http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

సోమవారం 10 అక్టోబర్ 2022

పేజీలు : 4 వెల : 5/-

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# టీఆర్ఎస్ బలోపేతంపైనే దృష్టి..!





- దేశ రాజకీయం టీడీపీతోనే..!!
- రాష్ట్ర రాజకీయం టీడీపీతోనే..!!
- టీడీపీ బలాన్ని టీఆర్ఎస్ వైపు మళ్లించేలా..
- ఏపీలో పాగా వేస్తేనే
- టీడీపీపై దృష్టి పెట్టారా?

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీకి తెలగాణలోనే కార్యకర్తల బలం ఎక్కువ. విభజన తర్వాత ఏపీలో టీడీపీ అధికారంలోకి రాగలిగింది. వరుసగా జరిగిన రెండు ఎన్నికల్లో తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి పాగా వేసింది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్దిన కేసీఆర్ స్వరాష్ట్రంలో ఆ పార్టీ బలాన్ని తన టీఆర్ఎస్వైపు తిప్పుకొని బలోపేతమయ్యారు. ప్రస్తుతం దేశంలో ఆర్థికంగా అతి బలమైన పార్టీగా టీఆర్ఎస్ రూపుదిద్దుకుంది.

-2లో



## ఖలిస్థాన్ రెఫరెండాన్ని ఆపండి

- కెనడా ప్రభుత్వానికి భారత్ డిమాండ్
- అధికారికంగా దౌత్య మార్గంలో కోరిన భారత్
- కెనడా స్పందనపై ఆసక్తి
- భారత సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని లోగడ ప్రకటన

# బండి సంజయ్.. భూతవైద్యం కోర్సులో చేరితే బాగుంటుంది

- క్షుద్రపూజలు, మంత్రతంత్రాల పేరుతో విష ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- తాంత్రిక విద్యలు ప్రవేశపెట్టింది బీజేపీయేనని విమర్శించిన తెలంగాణ మంత్రి
- మునుగోడులో బీజేపీ కార్లు, బైకులు పంచి గెలవాలని చూస్తోందని ఆరోపణ



హైదరాబాద్:

టీఆర్ఎస్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే.. మంత్ర తంత్రాలు, క్షుద్ర పూజల పేరుతో బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. నిజానికి వీటిని ప్రోత్సహించేది బీజేపీయేనని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లోని బెనారస్ యూనివర్సిటీలో భూత వైద్యంలో సర్టిఫికెట్ కోర్సును ప్రవేశ పెట్టినది బీజేపీ ప్రభుత్వమేనని చెప్పారు. టీఆర్ఎస్ పై ఆరోపణలు చేస్తున్న బండి సంజయ్ వెళ్లి.. ఆ భూత వైద్యం కోర్సులో చేరితే బాగుంటుందని ఎద్దేవా చేశారు. మునుగోడులో బీజేపీ అడ్డదారిలో గెలిచే ప్రయత్నం చేస్తోందని, 2 వేల కార్లు, మోటార్ సైకిళ్లు బుక్ చేశారంటూ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇవాళ మోటర్ సైకిళ్లు, రేపు మీటర్లకు మోటర్లు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. "గెలిచేది రాజగోపాల్ ధనమా?. ప్రజాస్వామ్యమా?. మా దగ్గర తాంత్రిక పూజలు లేవు, ఉన్నది లోక్ తాంత్రిక్ మాత్రమే. బెనారస్ వర్సిటీలో భూత వైద్యంలో సర్టిఫికెట్ కోర్సు బీజేపీ తెచ్చింది. బండి సంజయ్ భూత వైద్యం కోర్సులో చేరితే -మిగతా2లో



## పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నోటిఫికేషన్‌ను సవరించాలి

- సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాసిన బండి సంజయ్
- పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌లో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేయాలని వినతి
- ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రధాని మోదీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రవేశ పెట్టారన్న సంజయ్
- రాష్ట్ర ప్రభుత్వం దీన్ని విస్మరించడం బాధాకరం అని వ్యాఖ్య
- ఈడబ్ల్యూఎఫ్ అభ్యర్థులకూ కటాఫ్ మార్కుల్లో మినహాయింపు ఇవ్వాలని డిమాండ్

3



## రెండోసారి డీఎంకే చీఫ్‌గా స్టాలిన్!...

- డీఎంకే అధినేతగా స్టాలిన్ మరోసారి ఏకగ్రీవం
- ఇటీవల ఏర్పాటైన డీఎంకే జనరల్ కౌన్సిల్
- స్టాలిన్ నాయకత్వానికే మొగ్గుచూపిన డీఎంకే నేతలు
- ప్రధాన కార్యదర్శిగా దురైమురుగన్
- కోశాధికారిగా టీఆర్ బాలు

# నేటినుండి అగ్నిధార ఈ పేపర్

- అగ్నిధార ఈ పేపర్ ట్రయల్ రన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ
- అతి తక్కువ కాలంలో మంచి గుర్తింపు
- మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్ష
- అభినందనలు తెలిపిన అదనపు కలెక్టర్

అగ్నిధారన్యూస్( పెద్దపల్లిజిల్లా)

అగ్నిధార పత్రిక గత సంవత్సర కాలంగా పెద్దపల్లి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి ఎప్పటికప్పుడు తాజా సమాచారంతోపాటు ,ప్రజా సమస్యల పైన సమకాలీన రాజకీయాల పైన అభివృద్ధి, సంక్షేమ, కార్యకలాపాల పైన, తాజా సమాచారంను అందిస్తూ, అతి తక్కువ కాలంలోనే పాఠకుల,ప్రజల అధికారుల, ప్రజాప్రతినిధుల, మన్ననలు పొందుతూ అత్యంత గుర్తింపు పొంది ,అందరి ఆదరాభిమానాలతో, మరో ముందడుగు వెయ్యబోతుంది. ఈ పేపర్ గా రూపాంతరం చెందుతున్న సందర్భంగా, అగ్నిధార యాజమాన్యం -మిగతా2లో



# బీఆర్ఎస్ బలోపేతంపైనే దృష్టి

తాజాగా టీఆర్ఎస్ పార్టీ పేరు భారత్ రాష్ట్ర సమితిగా మార్పు చెందింది. తెలంగాణకు పొరుగునే ఉన్న ఆంధ్రాలో బీఆర్ఎస్ ఏ పార్టీకి నష్టం చేకూరుస్తుందనే చర్చ మొదలైంది. ఇక్కడ కూడా కేసీఆర్ చంద్రబాబును దెబ్బకొట్టాలని చూస్తున్నారంటూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టీడీపీ బలాన్ని బీఆర్ఎస్ వైపు మళ్లించేలా ప్రణాళికలు రచించినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో టీడీపీ ని దాదాపుగా నేలమట్టం చేశామని, ఆ పార్టీకున్న నాయకులు, కార్యకర్తల బలాన్ని తమవైపు తిప్పుకున్నామని ఆ పార్టీశ్రేణులు భావిస్తున్నాయి.

**ఏపీలో పాగా వేస్తేనే**

ప్రయోజనం జాతీయ పార్టీగా ఎదగాలంటే ముందుగా పొరుగునే ఉన్న ఏపీలో పాగా వేయాలని కేసీఆర్ యోచిస్తున్నారు. రాష్ట్రంలో కులాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆ ప్రకారమే రాజకీయం చేసి పునాది వేసుకోవాలని చూస్తున్నారు. అయితే రాష్ట్రం విడిపోయిన



తర్వాత చంద్రబాబు పూర్తిగా ఏపీపైనే దృష్టిసారించారు. అక్కడ అధికారంలో ఉన్న కేసీఆర్ టీడీపీ ఎమ్మెల్యేలను తన పార్టీలోకి తీసుకోవడమే కాకుండా నాయకులు, కార్యకర్తలను కూడా చేర్చుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో టీడీపీ బలహీనపడింది.

**టీడీపీపై దృష్టి పెట్టారా?**

తెలంగాణలో పోటీకి దిగిన ప్రతిసారీ టీడీపీని ఆంధ్రుల పార్టీ అని, చంద్రబాబును ఆంధ్రావోడు అంటూ కేసీఆర్ చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంతో బాబుకు ఎదురుదెబ్బలు తగిలాయి. మొదటినుంచి టీడీపీలోనే ఉన్న కేసీఆర్‌కు ఇప్పటికీ ఏపీలో స్నేహితులున్నారు. తనతో సన్నిహితంగా ఉండేవారు.. సీటు దక్కని నేతలు, యాక్టివ్ గా లేనివారందరినీ బీఆర్ఎస్‌లో చేర్చుకొని రాజకీయం చేయడానికి సిద్ధమయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు బీఆర్ఎస్‌పై స్పందించలేదు. మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన్నుంచి చిరునవ్వే సమాధానమైంది. ఒకరకంగా చంద్రబాబు బీఆర్ఎస్ ను లైట్ గా తీసుకున్నారని అర్థమవుతోంది. రాజకీయంగా వ్యూహాలు రచించడంలో కేసీఆర్ ను మించినవారు లేరు. అతన్ని తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని, తమ జాగ్రత్తలో తాముంటున్నామని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. ఎవరి వ్యూహాలు పనిచేస్తాయో? ఎవరు ఎవర్ని బలహీనపరుస్తారో కాలమే నిర్ణయించనుంది.

## మునుగోడులో కాంగ్రెస్‌కు బిగ్ షాక్.. తమ్ముడి కోసం ట్విస్ట్ ఇచ్చిన వెంకన్న!

**కాంగ్రెస్‌కు గట్టి షాకిచ్చిన కోమటిరెడ్డి.. మునుగోడులో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ!**




**హైదరాబాద్:** తెలంగాణలో మునుగోడు ఉప ఎన్నికల హీట్ కొనసాగుతోంది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలా విజయం సాధించాలో అనే దిశగా పొలిటికల్ పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. అయితే, ఇప్పటి వరకు మునుగోడు ఉప ఎన్నికల కోసం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. కాంగ్రెస్‌కు ప్రచారం చేస్తారని అంతా భావించారు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి కూడా కోమటిరెడ్డి ప్రచారానికి వస్తారనే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. కానీ, అనూహ్యంగా కోమటిరెడ్డి అందరికీ షాకిచ్చారు. కాగా, మునుగోడు ఉపఎన్నిక ప్రచారానికి కోమటిరెడ్డి వెంటకరెడ్డి దూరంగా ఉండనున్నట్టు సమాచారం. ఈనెల 15వ తేదీన కోమటిరెట్టి.. తన కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్లనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన తర్వాతే ఆయన మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి వచ్చే ఛాన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇక, మునుగోడు ఉప ఎన్నికల బరిలో కోమటిరెడ్డి సోదరుడు.. రాజగోపాల్ రెడ్డి బీజేపీ తరఫున పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కుటుంబ సభ్యుల ఒత్తిడి ? మేరకు ఆయన విదేశీ పర్యటనకు వెళ్తున్నట్టు సమాచారం. అయితే, మునుగోడులో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు బలంగా ఉండటంతో.. కోమటిరెడ్డి స్టార్ క్యాంపెయిన ర్‌గా ప్రచారానికి వస్తే హస్తం పార్టీకి అనుకూలంగా ఉండేది. కానీ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఇలా ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రూ.2.5 కోట్ల నగదు: సిటీలో భారీగా హవాలా మనీ



భాగ్యనగరంలో హవాలా నగదు భారీగా డబ్బు పట్టుబడుతోంది. ఇటీవల రూ.2 కోట్లు దొరకగా.. ఇవాళ మరోసారి నగదు దొరికింది. పక్క సమాచారంతో పోలీసులు రైడ్ చేస్తున్నారు. వారికి అందిన సమాచారంతో దాడులు చేపట్టగా పెద్ద మొత్తంలో నగదు పట్టుబడుతుంది. దీంతో మరింత పకడ్బందీగా సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్ సిటీ హవాలా డబ్బుకు అడ్డాగా మారిందా అనే సందేహాలు కలుగుతున్నాయి. సిటీలో ఇటీవల భారీగా హవాలా డబ్బు పట్టుబడుతోంది.రెండు రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లో 54 లక్షల రూపాయల డబ్బు పట్టుబడిన సంగతి తెలిసిందే. ఇవాళ అదే ప్రాంతంలో మరో 2.5 కోట్ల రూపాయల హవాలా డబ్బు పట్టుబడింది. ఆ నగదును వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. డబ్బుతో దొరికిన వారిని అదుపులోకి తీసుకుని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో దాదాపు రూ.4 కోట్ల హవాలా డబ్బును పోలీసులు సీజ్ చేశారు. వారం వ్యవధిలోనే ఇంత మొత్తంలో నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. ఒక వైపు డ్రగ్స్ సరఫరా.. మరోవైపు హవాలా నగదు కూడా పట్టుబడుతోంది. వాస్తవానికి సిటీలో ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. అయినప్పటికీ గుట్టుగా దందా సాగుతూనే ఉంది. మరికొన్ని ఇష్యూస్ వెలుగులోకి రావడం లేదని అంటున్నారు.

## పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నోటిఫికేషన్ ను సవరించాలి

పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ లో ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల్లో మినహాయింపు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నోటిఫికేషన్ లో ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల్లో మినహాయింపు ఇవ్వకపోవడం దారుణమని సంజయ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రకుల పేదలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన సంగతిని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. తక్షణమే ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కూడా కటాఫ్ మార్కుల్లో మినహాయింపు ఇస్తూ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నోటిఫికేషన్ ను సవరించాలని కేసీఆర్‌కు రాసిన లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు. 'ఇటీవల తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు విడుదల చేసిన సప్లిమెంటరీ నోటిఫికేషన్లో ప్రిలిమ్స్ మార్కుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మినహాయింపునిచ్చి, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు మినహాయింపునివ్వక పోవడాన్ని మీ దృష్టికి తీసుకురాదలిచాను. ఈ నోటిఫికేషన్లో ఎస్సీ, ఎస్టీలకు 20%, బీసీలకు 25%, జనరల్ అభ్యర్థులకు 30% కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు. దీంతో 40 మార్కులు వచ్చిన ఎస్సీ, ఎస్టీలు, 50 మార్కులు వచ్చిన బీసీలు, 60 మార్కులు వచ్చిన జనరల్ అభ్యర్థులకు మెయిన్ పరీక్ష రాయగలరు. ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల కటాఫ్ మార్కుల్లో ఎలాంటి మినహాయింపు ఇవ్వకపోవడం వల్ల వారు కూడా జనరల్



అభ్యర్థుల మాదిరిగా ప్రిలిమ్స్ లో 60, అంతకన్నా ఎక్కువ మార్కులు వచ్చిన వారే మెయిన్ పరీక్షకు అర్హులు కాగలరు. రిజర్వేషన్ లేని ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను ప్రవేశపెట్టి అగ్రవర్ణాల పేదలకు న్యాయం చేసింది. అయితే పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డులో ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు కటాఫ్ మార్కుల్లో మినహాయింపునివ్వకపోవడం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధం. ఈ నేపథ్యంలో పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు విడుదల చేసిన సప్లిమెంటరీ నోటిఫికేషన్ ను సవరిస్తూ ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులు మెయిన్ పరీక్ష రాసేందుకు ప్రిలిమ్స్ కి 25% అంటే 50 మార్కులను కటాఫ్ గా నిర్ణయించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ' అని లేఖలో పేర్కొన్నారు.

# మునుగోడులో మరో ట్విస్ట్.. రాజగోపాల్‌రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు చేసిన టీఆర్ఎస్ నేతలు**

**మునుగోడులో బీజేపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**రాజగోపాల్ రెడ్డి క్విడ్ ప్రో కోకు పాల్పడ్డాడన్న టీఆర్ఎస్ నేతలు**

**రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు పనులు తీసుకున్నాడని ఆరోపణ**

**హైదరాబాద్:** మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. రూ.18 వేల కోట్ల కాంట్రాక్టు పనులు తీసుకుని బీజేపీలో చేరడం ద్వారా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్విడ్ ప్రో కోకు పాల్పడ్డారని టీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. తెలంగాణలో మునుగోడు ఉప ఎన్నికల వేళ రాజకీయాల్లో అనుకోని ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే అధికార టీఆర్ఎస్, బీజేపీ నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, ఆయనపై అనర్హత వేటు వేయాలని ఈసీని కోరారు. రూ.18 వేల కోట్ల పనులు తీసుకుని, మునుగోడులో ఓట్లు కొంటున్నారని వివరించారు. ఆ రూ.18 వేల కోట్లలో ఈటల రాజేందర్ కు కూడా వాటా ఉందని టీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మునుగోడులో నవంబరు 3న ఉప ఎన్నిక పోలింగ్ జరగనుండగా, రాజకీయ విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్రతరం



అయ్యాయి. తాజాగా మునుగోడు విషయంలో మరోసారి ఆసక్తికర ఘటన జరిగింది. మునుగోడులో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై టీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘం(ఈసీ)కి ఫిర్యాదు చేశారు. కోమటిరెడ్డి.. రూ.18వేల కోట్ల కాంట్రాక్ట్ తీసుకొని క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో రాజగోపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డిపై అనర్హత వేటు వేయాలి. రాజగోపాల్‌రెడ్డి రూ. 18వేల కోట్ల పనులు తీసుకుని మునుగోడులో ఓట్లు కొంటున్నారు. రూ. 18వేల కోట్లలో హుజురాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు కూడా వాటా ఉంది అంటూ వ్యాఖ్యలు చేశారు.

# మా పార్టీపై చంద్రబాబు స్పందన చూశా

తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మారిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ నేత కేటీఆర్ ఇటీవలే మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. బీఆర్ఎస్ ప్రకటనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు స్పందించిన విధానంపై కేటీఆర్ అఫెండ్ అయినట్లు కనిపించింది. చంద్రబాబు స్పందనను చూశామన్నారు. "మా పార్టీ ప్రకటనపై నవ్వారు అంట కదా" అన్నారు. తెలంగాణతో సరిహద్దులు పంచుకుంటున్న మహారాష్ట్ర, కర్ణాటక గురించి స్పష్టంగా మాట్లాడారు. పొరుగున ఉన్న ముఖ్యమంత్రి జగన్ తో మాట్లాడారా? అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. ఏపీ రాజకీయాల గురించి ఆయన తొందరెందుకంటూ సమాధానం దాటవేశారు. అక్కడ ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, అయినా తెలుగు రాష్ట్రాల్లో కేసీఆర్ గురించి తెలియనివారుంటారా? అని ఎదురు ప్రశ్నించారు. జాతీయ పార్టీ ప్రకటనకు ఏడెనిమిది నెలలకు ముందే ఇతర పార్టీల నేతలందరితో కేసీఆర్ మాట్లాడారన్నారు. మాష్టార్జీ సాహిత్యం – మట్టి పరిమళాలు కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో టీఆర్ఎస్ పై



అక్కడి ప్రజలకు అభిమానం ఉందని, టీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలకు వారంతా ఆకర్షితులై తమ ప్రాంతాలను తెలంగాణలో కలపమని అక్కడి ప్రభుత్వాలను తెలంగాణ కలపమని అడుగుతున్నారన్నారు. దీన్నిబట్టి కర్ణాటక, మహారాష్ట్రలో పోటీచేయడానికి ఎక్కువ అవకాశాలున్నాయని, గుజరాత్ గురించి ఆలోచన చేస్తున్నామని, ఈ ఏడాది చివరలో ఎన్నికలు జరుగుతున్నందున సమయం సరిపోతుందా? లేదా? అనేదే సందిగ్ధంగా మారిందన్నారు.

## బండి సంజయ్.. భూతవైద్యం కోర్సులో చేరితే బాగుంటుంది

-మొదటి పేజి తరువాయి

బాగుంటుంది" అని హరీష్‌రావు ఎద్దేవా చేశారు. వందే భారత్ రైళ్లు బర్రెలు అడ్డొస్తేనే తుక్కుతుక్కు అవుతున్నాయి. బీజేపీ నేతలు వందే భారత్ మాటలు మాట్లాడొద్దు అంటూ మంత్రి మండిపడ్డారు.



**మునుగోడులో కార్లు, బైకులు పంచే ప్రయత్నం**

మునుగోడు ఉప ఎన్నికల్లో దొడ్డిదారిన గెలిచేందుకు రాజగోపాల్ రెడ్డి, బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఓట్ల కోసం డబ్బులు పంచడమేగాకుండా 2 వేల కార్లు, 2 వేల బైకులు కొనిచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. టీఆర్ఎస్ నాయకులను సైతం ప్రలోభ పెడుతున్నారన్నారు. బైకులు, కార్లు ఎక్కడి నుంచి తెస్తున్నారో ఆరా తీస్తున్నామని, దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మునుగోడు ప్రజలు ఆలోచించాలి. వారి ఆత్మ గౌరవానికి ఇది పరీక్ష. టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. కానీ బీజేపీ చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు భారీగా పెంచింది. ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మి దేశాన్ని ఆగం చేశారు. దేశ సైనికులను కూడా వదలకుండా అగ్నిపత్ స్కీం తీసుకొచ్చి వారి ఉసురు పోసుకుంటోంది. క్షుద్రపూజలు అంటూ విష ప్రచారాలు చేస్తోంది. కార్లు, బైకులు కాదు విమానాలు కొనిచ్చిన మునుగోడు ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారు" అని మంత్రి హరీష్‌రావు అన్నారు.

## తెలంగాణలో మరో మూడు రోజులూ భారీ వర్షాలు.. జిల్లాల వారీగా వాతావరణ శాఖ అంచనాలివీ..

**ఉమ్మడి ఆదిలాబాద్ మినహా అన్నిచోట్లా భారీ వర్షాలకు అవకాశం**

**సోమవారం నుంచి దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో కాస్త తగ్గనున్న వానలు**

**జిల్లాల వారీగా వానల అంచనాల మ్యాప్ లను విడుదల చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

తెలంగాణలో మరో మూడు రోజుల పాటు వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆ తర్వాత కూడా మరో రెండు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు




పడతాయని.. ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సోమవారానికి సంబంధించి 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను ప్రకటించింది. మిగతా చోట్ల కూడా అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని వెల్లడించింది.

**వచ్చే మూడు రోజులు ఏయే జిల్లాలకు..**

సోమవారానికి సంబంధించి.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల, ఖమ్మం జిల్లాలు మినహా తెలంగాణ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ ను వాతావరణ శాఖ జారీ చేసింది. మంగళవారానికి.. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్ అర్బన్, రూరల్, జనగాం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని.. మిగతా జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని పేర్కొంటూ ఎల్లో అలర్ట్ ఇచ్చింది. బుధవారానికి సంబంధించి.. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, రూరల్, జనగాం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. మిగతా 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదు కావొచ్చని తెలిపింది.

## భారత్ జోడో యాత్ర.. 23న రాష్ట్రంలోకి రాహుల్.. అక్కడి నుంచే షురూ..

**హైదరాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 23నే తెలంగాణలోకి ప్రవేశించనుంది. నారాయణపేట జిల్లా శివారులోని కృష్ణ మండలం గూడవల్లూరు గ్రామంలోకి ప్రవేశించాక రోజంతా యాత్ర సాగనుంది. అదే



రోజు సాయంత్రానికి మక్తల్ చేరుకొని దీపావళి సందర్భంగా 24, 25 తేదీల్లో పాదయాత్రకు రాహుల్ విరామం ప్రకటించి అక్కడే బస చేస్తారని.. ఈ నెల 26న మక్తల్‌లో రాహుల్ యాత్ర తిరిగి ప్రారంభమవుతుందని గాంధీ భవన్ వర్గాలు వెల్లడించాయి. యాత్ర రూట్‌మ్యాప్‌పై శనివారం గాంధీ భవన్‌లో సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, ఏఐసీసీ పర్యవేక్షకులు బైజు, సుశాంత్ మిశ్రాలు పాల్గొన్నారు.

## నేటినుండి అగ్నిధార ఈ పేపర్

-మొదటి పేజి తరువాయి

మీతో తెలుపుటకి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రోజు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అగ్నిధార ఈ పేపర్ ట్రాయల్ రన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారంతో తక్కువ సమయంలో అత్యంత ప్రజాదరణ పొందిన పత్రిక అగ్నిధార అన్నారు. రాబోయే రోజుల్లో ఈ పేపర్.. మరింత అభివృద్ధి చెందాలని. మరింత గుర్తింపు పొంది ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపైన, అభివృద్ధి, సంక్షేమ పథకాల పైన, మంచి మంచి కథనాలు రాయాలన్నారు. ఈ సందర్భంగా అగ్నిధార యజమాన్యం చేగొండ రవి కుమార్ యాదవ్ ని అభినందించారు



# రామగుండం బిఎస్పీ అద్వర్యంలో మాన్యవార్ కాన్సీరాం 16 వ వర్థంతి వేడుకలు

**అగ్నిదార న్యూస్ ,(రామగుండం):** రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలోని బీఎస్పీ కార్యకర్తల ఆధ్వర్యంలో మాన్యవార్ కాన్సీరాం 16 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారంనాడు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి మాంపెల్లి రవికుమార్ అధ్యక్షతన కాన్సిరాం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జి పేగ నరేష్ , పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరికిల్ల రాజనర్సయ్య గార్లు మాట్లాడుతూ మాన్స వార్ కాన్సీరాం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలన్ని ఏకం చేసి బహుజన రాజ్యాధికారాన్ని అందించె విధంగా భారత దేశ రాజకీయాన్ని మలుపు తిప్పిన మహాశికరం బహుజన ఉద్యమ రత శారధీలిమాన్స వార్ కాన్సీరాం గారన్నారు. వారి ఆశయాలను కోన సాగించాలని రాబోయే బహుజన రాజ్యాధికారం సాదించె దిశగా బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బహేన్ జీ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాధికారాన్ని సాదించు టకై ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ లు కాసిపేట స్వామి , ఈదునూరి ధర్మరాజు , ఉపాధ్యక్షులు ఉప్పులేటి పర్వతాలు, కార్పోరేషన్ కార్యదర్శి సిరికొండ సది కార్యకర్తలు ఈదునూరి నరేష్ మిట్టాపెల్లి నాంపల్లి , ఉప్పులేటి పోచయ్య, యం.డి.గౌస్ తదితరులు పాల్గొన్నారు




## శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు.జడ్పీ చైర్మన్



**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటానికి పూల మాల ఘన నివాళులు అర్పించారు.మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుంది. రామాయణ మహాకవ్యాన్ని మానవాళికి అందించి సీతారాముల జీవితాన్ని ప్రపంచానికి పరిచయం చేసి ధర్మస్థాపన గావించిన ఆదికవి వాల్మీకి.నేడు రామ కావ్యం వెలుగుల్లో మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శ్రీ మహర్షి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** పట్టణ స్వాగత్ ఫంక్షన్ హాల్ లో జగిత్యాల పట్టణ నూర్ భాషా (దూదేకుల) సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .అనంతరం ఎమ్మెల్యే ని సన్మానించిన కార్యవర్గ సభ్యులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ శాంతి కి కృషిచేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గనికి శుభాకాంక్షలు అని అన్నారు. నూర్ భాషా కులస్తుల్లో అత్యదికంగా పేద వారు ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని కుల మతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, అన్ని రంగాల్లో అభివృద్ధి కి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ని బలపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు.కరోనా వల్ల కొంత అభివృద్ధి ఆలస్యమైనా ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణ లో అభివృద్ధి చేసామని అన్నారు.మైనార్టీ ల కోసం మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేశామని వాటిని ఉపయోగించు కోవాలని అన్నారు.నూర్ బాషా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మొహమ్మద్ బాబు జానీ, హసీనా, సోకురా బి, జగిత్యాల అధ్యక్షులు అబ్దుల్ అజీమ్,కార్యవర్గ సభ్యులు,టి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు ఎం.ఎ. ఆరీఫ్,సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అగ్నిధార న్యూస్ నస్పూర్** నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జున కాలనీలోని సింగరేణి స్టేడియం లో ఈవో సిసి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ ప్రారంభించిన ఈ పోటీల్లో మంచిర్యాల నస్పూర్ మున్సిపాలిటీల నుంచి 28 జట్లు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ చైర్మన్ తోట శ్రీనివాస్, ట్రస్మా స్పోర్ట్స్ కార్యదర్శి పెంచాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలుగురి ప్రభాకర్ ను ఆదుకున్న తోటి ఫౌండేషన్ సభ్యులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం ):** అకస్మాత్తుగా కాళ్ళు చేతులు చచ్చు పడి అనారోగ్య బారిన పడిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుడు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఇరవై నాల్గో వార్డు విఠల్ నగర్ కు చెందిన హెచ్ కె ఆర్ టోలిగేట్ లో పని చేసే కోలుగురి ప్రభాకర్ కు అకస్మాత్తుగా కాళ్ళు చేతులు సచ్చుపడి మంచనికే పరిమితమై దీన స్థితి ఉన్న అతన్ని గమనించిన తోటి ఉద్యోగి ఫోన్ ద్వారా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు తెల్పగా ఆదివారం ప్రభాకర్ ఇంటికి వెళ్లి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు. ఇరవై ఐదు కిలోల బియ్యం అందజేశారు. అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ ప్రభాకర్ యొక్క పరిస్థితి చూసి చాలా బాధవేసిందని ఈ ఏడాది సేవా స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపించిన ట్రస్టు లో కొలుగురి ప్రభాకర్ సభ్యులుగా చేరి ప్రతి నెల అతనికి తోచిన సహాయం అందిస్తు మేను చేసే సేవలో భాగస్వాములు అయి నన్ను ముందుకు నడిపించారు అలాంటి సేవా హృదయం కలిగిన ప్రభాకర్ కి అకస్మాత్తుగా కాళ్ళు చేతులు సచ్చుపడి అనారోగ్యంకు గురి కావడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభాకర్ కు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల సాగరం ఎప్పుడు ఉంటుందని బాధితునికి ధైర్యం చెప్పారు. సేవాస్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు చింతల భాస్కర్ సహకారంతో ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఇరవై ఐదు కిలోల బియ్యం అందజేశారు.తమకు సహకరిస్తున్న చింతల భాస్కర్ రావుకి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులందరికి పేరుపేరునా ప్రభాకర్ కుటుంబం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బొంతల లక్ష్మణ్. ఎనగంటి లక్ష్మీనారాయణ వినయ్. తదితరులు పాల్గొన్నారు

## పార్టీ మారాలని బెదిరిస్తే వీపు విమానం మూత మోగుద్ది

**కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (మునుగోడు):** మునుగోడు నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. "మీరు ఓట్లేసి గెలిపించిన వాళ్లు సంతలో పశువుల్లా అమ్ముడు పోయారు. వారి వెంట మీరు ఉండరని అనుకుంటున్నా. ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్న పార్టీ నుంచి రాజగోపాల్‌రెడ్డి.. ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్న పార్టీలోకి వెళ్లారు. అభివృద్ధి ఎలా జరుగుతుందో ఆయనకే తెలియాలి. ఓట్ల రూపంలో వారిని చిత్తుగా ఓడించాలి. చీర నేసే పనికూడా సిరిసిల్లకే పోతోంది.. ఈ విషయం ఇక్కడి పద్మశాలీ సోదరులు ఆలోచించాలి. పార్టీ మారాలని బెదిరిస్తే.. వారు ఎంతటి వారైనా సరే వాళ్ల వీపు విమానం మోత మోగుతుంది. పేదల కోసం కాంగ్రెస్ చేసిన పనులను గుర్తు పెట్టుకుని నిర్ణయం తీసుకోండి. కాంగ్రెస్‌కు అండగా నిలబడి కాంగ్రెస్‌ను గెలిపించండి. నాలుగు ఉప ఎన్నికల్లో తెరాస, భాజపాలను గెలిపిస్తే మార్పు ఏమీ రాలేదు. మహిళలంటే కేసీఆర్‌కు చిన్న చూపు. ఒక ఆడబిడ్డకు మునుగోడులో ఎమ్మెల్యే అవకాశం ఇవ్వండి. మీ ఆడబిడ్డకు ఒక్క అవకాశం ఇస్తే.. మీ సమస్యలపై కొట్లాడి మీ వైపు నిలుస్తుంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలబెట్టండి.. ఆడ బిడ్డల శక్తిని చూపించండి" అని రేవంత్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## కలెక్టరేట్లో వాల్మీకి జయంతి వేడుకలు




**అగ్నిధార న్యూస్ మంచిర్యాల** రామాయణం మహా గ్రంధాన్ని రచించి అందించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు ఆదివారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కు చెందిన వాల్మీకి రామాయణం మహా గ్రంధాన్ని రచించి ఆది కవిగా పేరుగాంచారని అన్నారు. సామాన్యుడు తలుచుకుంటే చేయలేనిది ఏదీ లేదని నిరూపించారని తెలిపారు. వాల్మీకి స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మైసమ్మతల్లి బోనాల కార్యక్రమంలో పాలకుర్తి జడ్పీటీసి.



**అగ్నిదార న్యూస్ ,(రామ గుండం):** స్థానిక పాలకుర్తి మండ లం, బసంతనగర్ లో ఎర్పాటు చేసిన మైసమ్మతల్లి బోనాల కార్యక్రమానికి పాలకుర్తి జెడ్పీటీసి కందుల సంధ్యారాణి హజర య్యారు.ఈ సంధర్భం గా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి బోనం సమర్పిం చారు. ప్రజలంతా సుఖ శాంతులతో విలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్య క్రమంలోవారితో పాటుగా... గండికోట కుమార్, గండి కోటసురేష్, శంకర్, కొంరయ్య, ఎల్లయ్య, తిరుపతి, కుమార్, సమ్మయ్య, పద్మ, ఎల్లమ్మ ,గంగమ్మ, తదిత రులు పాల్గోన్నారు.

## టపాసులు దుకాణాలకు అనుమతి తప్పనిసరి

**రామగుండం ఏసీపీ గిరి ప్రసాద్**




**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని రామగుండం ఏసీపీ గిరి ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్, నగర పాలక, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనుమతి లేకుండా అమ్మిన, బాణసంచా నిల్వ చేసినా తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ వైపు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**అగ్నిదార న్యూస్ ,(రామ గుండం):** నల్గొండ జిల్లా మనుగోడు నియోజకవర్గం లో జరుగు తున్న ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరి చేందుకు ప్రజలందరూ సిద్దంగా ఉన్నా రని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. అదివారం మనుగోడు నియోజక వర్గం చందురూ మండలం బంగారిగడ్డ లో ఎమ్మెల్యే చందర్ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెల్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు పోందినవారే ఉన్నరని, కెసిఆర్ ని తమ పెద్ద కొడుకుగా ప్రజలందరూ భావిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు రాష్ట్ర ముఖ్య మంత్రి పాలన టిఆర్ఎస్ పార్టీ గెలిపిస్తుంద న్నారు. దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో పేదల సంక్షేమం జరుగుతుంద న్నారు. ప్రజలందరూ రాష్ట్రంలో జరుగుతున్న అన్ని విషయాలను గమనిస్తున్నారని మును గోడు ఉప ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాల చెంపచెల్లుమనిపించి టీఆర్ఎస్ పార్టీకి పట్టం కడుతారని అన్నారు. మునుగోడు ప్రజలందరు టిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓట్లు వేసి ఆఖండ మేజార్టీతో గెలిపించాలని కోరారు.

## చెరువు కట్టపై కొమురం భీం వర్ధంతి వేడుకలు.



**అగ్నిధార న్యూస్ మంచిర్యాల** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పైన వాకర్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ ముద్దుబిడ్డ జల్ జంగల్ జమీన్ కోసం సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ 82వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకర్ సభ్యులు మాట్లాడుతూ కొమరం భీం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాముని చెరువు వాకర్ సభ్యులు, సింగరేణి విశ్రాంత కార్మికులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో ఘనంగా కొమురం భీం వేడుకలు



**అగ్నిధార న్యూస్ మంచిర్యాల** కొమురం భీం సేవా సమితి ఆధ్వర్యంలో 82వ కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మంచిర్యాలలో బాయ్స్ హై స్కూల్ మైదానంలో ఆదివారం వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ పాల్గొన్నారు. కొమురం భీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ముఖ్య అతిథి మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొమురం భీం వర్ధంతిని అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లతో మ్యూజియం ఏర్పాటు చేశారు.

## అడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్




**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి)** జహీరాబాద్ డివిజన్ మొగుడం పల్లి మండలంలోని మన్నపుర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేర కు ఆడపిల్ల పెండ్లి కోసం తన వంతు ఆర్థిక సహాయం చేశారు, మన్నపూర్ గ్రామానికి చెందిన ఖాజామియా కూతు రు పక్కిర్ సమిన బేగం పెళ్లికి 5011 రూపాయల చెక్ ద్వారా ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా సర్పంచ్ కు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర వాల్ పోస్టర్ విడుదల



**అగ్నిధార న్యూస్ తలకొండపల్లి (ఆమనగల్)** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రంలో బహుజన నాయకుల ఆధ్వర్యంలో కాన్షీరాం గారి 16.వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూవ్వుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆమనగల్లు పట్టన కేంద్రంలోని శ్రీశైలం-హైదరాబాద్ హైవే రోడ్డు పైన అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర వాల్ పోస్టర్లను విడుదల చేసిన సామాజిక ఉద్యమ జాతర నిర్వహకులు నాయకులు అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర కో-ఆర్డినేటర్ జి,సుధాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పిటిసి అనురాధ పత్యనాయక్,రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ, మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ పత్యనాయక్, సామాజిక సేవా ఉద్యమ జెఎసి నాయకులు మెడికల్ షాప్ పాపిశెట్టి రాము,అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర ఇంచార్జి కెశమల్ల బిక్షపతి,గౌని నవిన్ గౌడ్,జాతర రథం ఇంచార్జి రాకేష్,జాతర సాంస్కృతి కకళాకారుల ఇంచార్జి జగన్, గోరటి యాదయ్య,తలకొండపల్లి మాజీ ఎంపీపీ దప్పురఘు రాములు,తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,పిఎఆర్ఎ,హెచ్ఆర్ ఏ,ఆర్గనైజర్ కొమ్ము తిరుపతి, వంకేశ్వం భీమయ్య, ఆమనగల్ అంబేద్కర్ యువజన సంఘం పౌండర్,డాక్టర్ వల్మాల శేఖర్ బహుజన సేనా జిల్లా అధికార ప్రతినిధి,చింతలపల్లి సర్పంచ్ మంజులకొప్పు యాదయ్య, జాతర నిర్వహకులు, సింగంపల్లి సర్పంచ్ అమనగంటి నర్సింహ్మా, ఎస్.చెన్నయ్య, లండం యాదయ్య,విఠాయిపల్లి రమేష్,డొక్కా పురుషోత్తం దళిత బహుజన నాయకులు, కె.జగన్, శివ, నర్సింహ్మా,రిపోర్టర్ మీసాల మహేష్,కె.యాదగిరి, కె.రాములు, దప్పు మహేష్, ఊరుకొండ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈనెల అక్టోబర్ 14.వ తేదిన ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో ఉదయం:11-00 గం.ల నుంచి సాయంత్రం వరకు నిర్వహించడం జరుగుతుందని జాతర కోఆర్డినేటర్ జి.సుధాకర్ తెలిపారు.ఈ యొక్క అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర కార్యక్రమ నికి, అంబేద్కర్ పూలే అభిమానులు అన్ని వర్గాల ప్రజలు సంఘులు విద్యార్థి, యువజన, మహిళ,కుల,ప్రజా సంఘాలు ,ప్రజా ప్రతినిధులు మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు,దళిత బహుజనులు అందరూ పాల్గొని జయప్రదం చేయగలరని తెలిపారు.

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన టీ పి సి సి నాయకులు.



**అగ్నిధార న్యూస్ (సంగా రెడ్డి)** జహీరాబాద్ టి.పి సి సి .నాయకులు వై. నరోత్తం ఆనారోగ్యంతో బాధపడుతున్న మొగుడంపల్లి మండలం గుడ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ టి.చంద్రారెడ్డి,ని... మరియు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటివలే డిస్ చార్జి అయ్యి స్వగ్రామానికి వచ్చిన కోలుకుంటున్న వారి కుమారుడు లక్ష్మీ నారాయణ రెడ్డి ని ఈ రోజు టీపీసీసీ నాయకులు వై.నరోత్తం గ్రామానికి వెళ్లి పరామర్శించారు ఓకె సారి తండ్రి కుమారుడు అనారోగ్యానికి గురి కావడము బాధ కరం అని అన్నారు. కష్ట కాలం లో మనో దైర్యం తో ఉండాలన్నారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు యం.మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, ఎంపీటీసీ సుదర్శన్ రెడ్డి. యం.డి.యూసుఫ్, పాక్స్ డైరెక్టర్ జేట్లప్ప,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్,చెంగల్ జైపాల్,సిద్దు రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



**అగ్నిధార న్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామాయనాన్ని రచించిన ఆది కవి,వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సర్పంచ్ హన్మంతు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జైపాల్ వార్డు సభ్యులు మహేష్.... ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, సంఘ సభ్యులు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**అగ్నిధార న్యూస్ (తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జామి మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ముజిబ్ రహమాన్,మస్జిద్ కమిటీ అధ్యక్షులు జహూరద్దిన్ (బాబర్), గ్రామ ఉప సర్పంచ్ అజీజ్,పాల్గొన్నారు,ఈ సందర్భంగా మస్జిద్ లో జరిగిన కార్యక్రమంలో మత గురువు ఇంతియజ్, మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త సర్వ మానవ సమానత్వం శాంతిస్థాపన లక్ష్యంగా సాగిన మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరిఫ్, మహమూద్ దస్తగీర్, ఆరిఫ్,మస్జిద్ కమిటీ సభ్యులు, సయిద్ రషీద్,అబ్బాస్,గౌస్, ఖజామైనద్దీన్, జానీ, నయుం, జమీర్, ఆసిఫ్, జాఫర్,రఫీక్, రహీం, తారద్దీన్, నసీర్, అక్బర్ భారీ, ముజీబ్, జమీర్,సయిద్, హసీబ్,ఆఫ్తాబ్ ఖయ్యుం,రహీం, సొహెల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాల్మీకి మహర్షి జయంతి



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పవిత్ర గ్రంథం రామాయణాన్ని రచించిన శ్రీవాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆదివారం అర్చకులు సంజీవ్ జోషి చే అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీవాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు, అనంతరం అర్చకులు సంఘం సభ్యులకు, గ్రామస్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు, అలాగే కుస్నూర్ గ్రామంలో కూడా శ్రీవాల్మీకిమహర్షి చిత్రపటానికి పూజాకార్యక్రమం నిర్వహించి జయంతిని ఘనంగా నిర్వహించారు.



**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి )"** సంగా రెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జాంబిగి(కే) గ్రామంలో ముస్లిం సోద రులు మిలదు ఉన్ నబి పండుగను చిన్న పెద్ద కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి చాల గ్రాండ్ గ నిర్వహించారు ఈ ర్యాలీ లో మొహ్మద్ మెయిన్, మతీన్, సింగీతం రఫీ, నిజాం,అప్సర్,అఖిల్, మతాబ్, మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొని సంతోషంగా జరుపుకున్నారు.

# మునుగోడు ప్రచారంలో ఎమ్మెల్యే మాణిక్ రావు

**అవ్వతో మాట్లాడి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే**



**అగ్నిధార న్యూస్ (మునుగోడు )** జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మునుగోడు అసెంబ్లీ నియోజక వర్గంలోని సంస్థాన్ నారాయణపురం మండలం లోని వావిల్ల పల్లి గ్రామం లో ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొని తెరాస ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ . ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వం అన్నారు ఆసరా పెన్షన్ కానీ. కళ్యాణ లక్ష్మి.శాది ముబరక్, రైతు బంధు .రైతు బీమా. రైతులకు 24 గం.ఉచిత విద్యుత్ . ఇట్ల ప్రతి కుటుంబానికి ఎదో ఒక సంక్షేమ పథకము లబ్ధి పొందింది అని .అందువల్ల తెరాస అభ్యర్థి కుసుకుట్ల ప్రభాకర్ రెడ్డి కి ఓటు వేసి గేలిపించలన్నరు. ఇక్కడ ఒచ్చిన ఎన్నికలు సొంత ప్రయోజనాల కోసం వచ్చిన ఎన్నికలు అని రాజగోపాల్ రెడ్డి 5. సం. రాలు పరిపాలించ మని ఎన్నుకుంటే సొంత ప్రయోజనాల కోసం 22 వేల కాంట్రాక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం తో లోపాయికారీ ఒప్పథం చేస్కొని కాంట్రాక్ట్ పొంది .కాంగ్రెస్ నుండి గెలిసి.శాసన సభ్యుడు గా ఎన్నికై 3 సం రల నుండి నియోజక వర్గం లో ఎమ్మెల్యే కనిపించక ప్రజా సమ స్యలు పట్టించుకోక . కాంట్రాక్ట్ ల కోసం రాజీనామా చేస్తే వచ్చిన ఎన్నికలు మునుగోడు ఎన్నికలు అని అన్నారు. అట్లా కాంట్రాక్ట్ లతో సంపాదించిన అక్రమ సొమ్ముతో పైసలు వెదజల్లి మునుగోడు లో గెలవాలని సు స్తున్న రాజగో పాల్ రెడ్డి కి మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు . ఇక్కడ 2014 లో ఎమ్మెల్యే గా ఎన్నికైన తెరాస అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. మీకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండేవాడు అని . 2018 ఎన్నికల్లో ఓడిన కూడా మీకు 4 సం రల నుండి నియోజక వర్గం ఉంటు ప్రతి దానికి అండగా నిలిచారు.అన్నారు. ఆయన ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తాడని.అందువల్ల మి నియోజక వర్గ అభివృద్ధికై . తెరాస అభ్యర్థి కె.ప్రభాకర్ రెడ్డి నీ గెలిపించి . కాంగ్రెస్ .బీజేపీ లకి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్నిధారా న్యూస్ (మునుగోడు)** మునుగోడు ఉపఎన్ని కలలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జనగామ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన ఇం టింటి కి తిరుగుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. టిఆర్ఎస్ అభ్యర్థి విజయం ద్వారానే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రచారానికి గ్రామస్తుల నుంచి అనూ హస్పందన వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ గ్రామ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కల్వకుర్తి నియోకవర్గ అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నాయకులు



**అగ్నిద్వారా న్యూస్ (తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పల పల్లి గ్రామంలో విజయ దశమి సందర్భంగా గట్టు ఇప్పలపల్లి ప్రీమియర్ లీగ్ వాలీబాల్ టోర్నమెంట్ వార్డు మెంబర్ ఏదుల మహేష్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగిసిన సందర్భం గా,గెలుపొందిన క్రీడావిజేతలకు షీల్డ్,నగదు, బహుమ తులు అందజేశారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోట ములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు,ఆటలలో మంచి నైపుణ్యం గల క్రీడాకారు లను గుర్తించి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ము న్నూరు రాజు,ఆర్గనైజర్ వార్డు మెంబర్ ఏదుల మహేష్, క్రీడాకారులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణలక్ష్మీ

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**అగ్నిధార న్యూస్ (రాజన్న సిరిసిల్ల )**బోయినిపల్లి మండల కోడూరుపక గ్రామానికి చెందిన 14 మంది లబ్దిదారు లకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం సీఎం పని చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డ లకు మేనమామగా మారి ఒక్క లక్ష 116 రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ,జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజన నాయకుడు కాన్షిరాం జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ (తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా కల్వ కుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండల కేంద్రంలో మండల కన్వీనర్ పబ్బతి శ్రీశైలం,తోటపల్లి మల్లేష్, ఆధ్వ ర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షి రాం గారి వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పించిన బిఎస్పీ నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాన్షిరాం ఈ దేశ రాజకీయాలకు ఒక దిక్సూచి అధికారానికి దూరంగా ఉన్న జాతులను ఏకం చేసి అధికారమనే కాంక్షను బహుజనులకు చూపిన గొప్ప నాయకుడు అనీ రాబోయే కాలంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాయకత్వంలో తెలంగాణలో కూడా బహుజన జెండా ఎగిరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్షులు తోటపల్లి మల్లేష్,బొచ్చుపల్లి రవి,గ్రామ అధ్యక్షులు,దప్పు మహేష్, మస్కరాజు,పబ్బతి కుమార్,దుబ్బ కుమార్,మురళి,రవి, దినేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన యువకులు



**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** జిల్లాలోని కోడీ మ్యాల మండలం అప్పారావు పేట్ గ్రామములో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో గరిగంటి మధు మరణిం చడం జరిగింది. ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి . మా వంతు సహాయం అందించాలనే సంకల్పం తో ఆ గ్రామ వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి మధు కుటుంబానికి నిత్య అవసరాల కొరకై 12000 రూపాయల నగదు వాట వ్ గ్రూపు సభ్యులు వారికి అందజేశారు .ఈ మంచి పనికి సహకరించిన ప్రతి ఒక్కరికి వాట్సప్ గ్రూప్ సభ్యులు ఐతం గణేష్ ,రేకులపల్లి తిరుపతి రెడ్డి, రేకులపల్లి గంగారెడ్డి, వేములవాడ మహేష్ ,సిరి మల్ల మధు ,గన్నేరువరం శ్రీకాంత్ చారి పలువురు వాట్సప్ గ్రూప్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ని ప్రజలు ,మధు కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలను చేస్తూ సహాయం చేస్తున్న గ్రామ యువకులను అభినందించారు.

# అడ్మిషన్ల ఫ్లెక్సీ నీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్




**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** పట్టణం లోని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల జగిత్యాల వారు దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సు లలో ప్రవేశం కొరకు ప్రత్యేక పేస్ అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంగా కళాశాల లో అందించే కోర్సుకు, వసతుల గురించి ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అడ్మిషన్ల ఫ్లెక్సీ నీ ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ .ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ ఉన్నదని, జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తారని, బీసీ స్టడీ సర్కిల్ డిజిటల్ లైబ్రరీ వర్చువల్ క్లాస్ రూమ్ డిజిటల్ బోర్డు ద్వారా పాఠ్యాంశాల బోధన మరియు అధునాతన ప్రయోగశాల జిమ్ము, రన్నింగ్ ట్రాక్ ఇలా అనేక సౌకర్యాలతో ఉత్తమ విద్యా బోధనకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయని ఈనెల 11 లోపు విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రవేశం పొందాలని కొందరు సరైన అవగాహన లేక దూర ప్రాంతాలలో ప్రవేశం పొంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కళాశాలకు ఐఎస్ఓ, న్యాక్ బి, హరిత మిత్ర అవార్డు, ఎన్ఐఆర్ గుర్తింపు ద్వారా డిగ్రీ కళాశాల ప్రాచర్యం పొందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. అశోక్,అధ్యాపకులు వేణు,ప్రకాష్,గోవర్ధన్,డా.రాజేశం,డా.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**అగ్నిధారా న్యూస్ (తలకొండపల్లి)** కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు వాల్మీకి ప్రజలు ఘనంగా నిర్వహించారు,అదేవిధంగా ఎస్టి రిజర్వేషన్ పునరుద్ధరించాలని కెసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా ప్రధానమైన డిమాండ్ ఎస్టి హెూదా, కల్పించాలన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ వాల్మీకి,గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు,మరియు గట్టు ఇప్పలపల్లి వాల్మీకి సంగం,శేఖర్, కిషన్, కొండల్,పవన్ వాల్మీకి, రమేష్, మల్లేష్,సత్యం, వెంకటయ్య, కౌరయ్య,శంకర్,భాస్కర్, రాఘవేందర్, నిరంజన్, మల్లేష్ నిరంజన్,యాది భరత్, అంజి, శివ,శీను,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

Printed,Publisher,Edited and Owner by: CHEGONDA, RAVIKUMAR YADAV, Village: Kothapalli.Mdl;Peddapalli.Dist:Peddapalli.State: Telangana.pincode,505162 Printed at RK Printers, Village:Kothapalli.Mdl:Peddapalli.Dist:Peddapalli.State:Telangana Coincide:505162 TETILE CODE TELTEL02040, EDITOR:CHEGONDA RAVIKUMAR YADAV.Contact,No:8008817828.Email:agnidharanews@gmail.com